క్లుప్తంగా

రూ.24.90 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు

• ఆర్‌అండ్‌బీ డీఈఈ మదన్‌కుమార్

ఆత్మకూరు: ఆత్మకూరు నియోజకవర్గంలో రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.24.90 కోట్లతో పలు రోడ్ల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు ఆ శాఖ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు బి మదన్‌కుమార్ అన్నారు. ఆత్మకూరులోని ఆయన కార్యాలయంలో శనివారం మాట్లాడుతూ ఆత్మకూరు నుంచి హసనాపురం వరకు 18 కి.మీ. రోడ్డు నిర్మాణం కోసం రూ.9.50 కోట్లు, నెల్లూరుపాళెం నుంచి వింజమూరు వరకు 18 కి.మీ. రోడ్డు నిర్మాణానికి రూ.9 కోట్లు, సంగం మండలం మర్రిపాడు నుంచి వంగల్లు వరకు 8 కి.మీ. రూ.2.7 కోట్లు, చేజర్ల మండలం తూర్పుకంభంపాడు నుంచి కాకివాయి వరకు 9 కి.మీ.కు రూ.3.7 కోట్లు మంజూరైనట్లు త్వరలో ఆయా రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. నెల్లూరుపాళెం, వింజమూరు రహదారి నిర్మాణంలో భాగంగా 9 కి.మీ. మేర డబుల్ రోడ్డు, మరో 9 కి.మీ. సింగిల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని వివరించారు. నాణ్యతాపరంగా ఎలాంటి లోపాలు లేకుండా రోడ్డు నిర్మాణ పనులు చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు డీఈ తెలిపారు. ఆయన వెంట సెక్షన్ అధికారులు అనిల్‌కుమార్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

మేకపాటి రాజారెడ్డి ఔదార్యం


బాధితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న మేకపాటి రాజారెడ్డి

ఉదయగిరి: ఉదయగిరికి చెందిన షేక్ రషీద్ బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న నేపథ్యంలో స్థానికులు ఆయన శస్త్ర చికిత్సకు అవసరమైన ఆర్థిక సాయం గురించి మేకపాటి రాజారెడ్డి దృష్టికి తెచ్చారు. దీనికి స్పందించిన రాజారెడ్డి శుక్రవారం వైఎస్సార్ జయంతి సందర్భంగా వెంటనే రూ.లక్ష ఆర్థిక సాయం బాధితుని కుటుంబ సభ్యులకు అందజేసి తన ఔదార్యం చాటుకున్నారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు మేకపాటి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకపాటి అభినయ్‌రెడ్డి, గాజుల తాజుద్దీన్, తదితరులున్నారు.


పేదల ఆర్థిక ఎదుగుదలే లక్ష్యంగా పాలన

• ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి


సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి

చేజర్ల (సోమశిల): పేద ప్రజల ఆర్థిక ఎదుగుదలే లక్ష్యంగా వారికి సంక్షేమ ఫలాలను అందించాలనే తపనతో రాష్ట్ర పాలన సాగుతోందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. శనివారం అనంతసాగరం మండలం దేవరాయపల్లి బిట్–1 పరిధిలోని పాతదేవరాయపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమ కోసం అందజేసిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను వారికి అందజేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పునరుద్ధరణ చేసిన రక్షిత మంచి నీటి పథకాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాలను అభి వృద్ధి చేసేందుకు దేవరాయపల్లి బిట్–1 సచివాలయ పరిధిలోనే రూ.14 కోట్లు నిధులు విడుదల చేసారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇంతటి నిధులు ఎప్పుడూ విడుదల చేయలేదన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లతానన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో 175కి 175 స్థానాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్పక విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, వైస్ ఎంపీపీ ఎ.సుధాకర్‌రెడ్డి, జేసీఎస్ కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి,సొసైటీ అధ్యక్షుడు కేతా రామకృష్ణారెడ్డి వైఎస్సార్‌సిపి నాయకులు బత్రెడ్డి జనార్దన్‌రెడ్డి, ఖాజామస్తాన్, ఎస్‌కే యస్దాని, చంద్ర, ప్రసాద్, పి సుబ్బారెడ్డి, మస్తానయ్య, చీర్ల భాస్కర్ రెడ్డి, నిషాంత్ రెడ్డి, ఎంపీడీఓ మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహిళలకు చీరల పంపిణీ



ఆత్మకూరు: ఆత్మకూరు మున్సిపల్ కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్‌బేగం, వైస్ చైర్మన్ షేక్ సర్దార్ పట్టణంలోని జమ్మిపాళెం గిరిజనకాలనీలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. దివంగత వైఎస్సార్ జయంతి పురస్కరించుకుని శనివారం కౌన్సిలర్, వైస్ చైర్మన్లు సొంత నిధులతో గిరిజన మహిళలకు ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ కె రమాదేవి, పార్టీ నాయకుడు సయ్యద్ జమీర్, కొండా చిన్న వెంకటేశ్వర్లు, గోవిందమ్మ పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

• ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి
• ఘనంగా వైఎస్సార్ 74వ జయంతి

ఆత్మకూరు: అన్ని వర్గాల ప్రజలకు అర్హతలే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందని, అందుకే చిరస్మరణీయుడయ్యారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ ఆవరణలో వైఎస్సార్ 74వ జయంతిని పురస్కరించుకుని శనివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ బస్టాండ్‌కు బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మాజీ జెడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డితో కలిసి వైఎస్సార్ పేరుతో భారీ కేక్ కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం కరీమున్నీసా, పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్లు షేక్ సర్దార్, డాక్టర్ శ్రావణ్‌కుమార్, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, సొసైటీ అధ్యక్షులు ఎస్. ప్రతాప్‌రెడ్డి, బూదళ్ల వీరరాఘవరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు నోటి వినయ్‌కుమార్ రెడ్డి, సయ్యద్ జమీర్, రహీం, కలాం, ఆరు మండలాల పార్టీ మండల కన్వీనర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 74వ జయంతి వేడుకలు ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. నల్లపరెడ్డిపల్లిలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామానికి చెందిన కరవళ్ల రవీంద్రారెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన సుమారు 30 మందికి వైఎస్సార్ ఫొటోలు, రూ.600 చొప్పున నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొడ్ల వెంకురెడ్డి, స్థానిక నాయకులు ఏడెం పెంచలరెడ్డి, ఏడెం శ్రీనివాసులు రెడ్డి, సింగారెడ్డి దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని నువ్వూరుపాడు, మహిమలూరు, బోయలచిరివెళ్ల, మురగళ్ల, బట్టేపాడు తదితర గ్రామాల్లో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో స్థానిక నాయకులు గడ్డం శ్రీనివాసులురెడ్డి, తోడేటి అశోక్, పట్టెడ చంద్రశేఖర్, బొలిగర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


ఆత్మకూరు: నివాళులర్పిస్తున్న విక్రమ్‌రెడ్డి

అనుమసముద్రంపేట: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతిని ఏఎస్‌పేటలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి స్థానిక నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ షౌకాత్ ఆలీ, మండల కో ఆప్షన్ సభ్యుడు సంధాని, నాయకులు ఏ కోటిరెడ్డి, సూరా శ్రీనివాసులరెడ్డి, జిలానీ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, మల్లికార్జున, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

చేజర్ల: దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని చేజర్లలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పిల్లలకు పంచారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ తిరుపతినాయుడు, మండల జేసీఎస్ కోఆర్డినేటర్ పూనూరు బాల గంగాధర్ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అనంతసాగరంలో

అనంతసాగరంలో శనివారం దివంగత వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంచారు. సోమశిల, రేవూరు, బొమ్మవరంలోనూ వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, జేసీఎస్ కోఆర్డినేటర్ అంకిరెడ్డి వైఎస్సార్‌సీపీ నేతలు బత్రెడ్డి జనార్దన్‌రెడ్డి, గుండుబోయిన ఈశ్వరయ్య, సర్పంచ్‌లు శోభ, పెంచలయ్య, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

సంగం: దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక చెక్‌పోస్టు సెంటర్‌లోని ఆయన విగ్రహానికి మండల కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, సీనియర్ నేత రఘునాథరెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంగారెడ్డిపాళెంలో సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. సిద్దీపురంలో గుండాల బాలచంద్రారెడ్డి, దువ్వూరులో మాజీ జెడ్పీటీసీ సభ్యులు దేవసహాయం, మర్రిపాడులో జేసీఎస్ కో–ఆర్డినేటర్ ముడి మల్లికార్జునరెడ్డి, గాంధీజనసంఘంలో మానికల చందన్ కుమార్ వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో పీఏసీఎస్ అధ్యక్షుడు పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి, కరిముల్లా, మల్లి, శివ, జనార్దన్, జహంగీర్, ప్రకాష్, శంకరయ్య, రామారావు పాల్గొన్నారు.


ఆత్మకూరురూరల్: నల్లపరెడ్డిపల్లిలో..

మరువలేని మహానేత వైఎస్సార్: మేకపాటి

ఆత్మకూరురూరల్ (మర్రిపాడు): దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అన్ని వర్గాల ప్రజలకు మరచిపోలేని మహా నాయకుడని నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి మేకపాటి రాజమోహన్ రెడ్డి అన్నారు. మర్రిపాడు మండలంలోని తన స్వగ్రామం బ్రాహ్మణపల్లిలో వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతిని పురస్కరించుకుని శనివారం తన కుమారుడు, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, తన సోదరుడు, ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డితో కలిసి వైఎస్ రాజశేఖర రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కోట్లాది మంది ప్రజల గుండెల్లో వైఎస్సార్ దేవుడిగా కొలువయ్యాడన్నారు. ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గంలోని మెట్ట ప్రాంత ప్రజలకు ప్రాణాధారమైన వెలుగొండ ప్రాజెక్ట్, సోమశిల హైలెవల్ కెనాల్ పనులు మంజూరు చేసి శాశ్వతంగా వారి గుండెల్లో మరుపురాని మహా నాయకుడు అయ్యారన్నారు. తరతరాలకు వైఎస్సార్ మెట్ట ప్రాంత ప్రజల ఆరాధ్య నాయకుడిగా నిలిచిపోతారన్నారు. ఆయన కుమారుడైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి మొదలు పెట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు గట్టి మేలు తలపెడుతున్నారన్నారు. కార్యక్రమంలో మేకపాటి అభినవ్‌రెడ్డి, జెడ్పీటీసీ కోఆప్షన్ మెంబర్ గాజుల తాజుద్దీన్, వైఎస్సార్‌సీపీ నాయకుడు కన్నపురెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి, రాజాల జయరామిరెడ్డి, చెన్ను శ్రీధర్‌రెడ్డి, రమణారెడ్డి, చెన్ను వెంకటేశ్వరరెడ్డి, ముటుకుందు లక్ష్మీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఏఎస్‌పేట: కేక్ కట్ చేస్తున్న నాయకులు


చేజర్ల: వైఎస్సార్ జయంతి వేడుకలు


సంగం: చెక్‌పోస్టు సెంటర్‌లో..

తెలుగు గడ్డపై వైఎస్సార్‌కు సుస్థిర స్థానం


కావలి: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

• కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: తెలుగు ప్రజల మనస్సుల్లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఎవరూ చెరపలేని సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలిలో ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం వైఎస్సార్ 74వ జయంతి సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. అక్కడి నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులతో ఎమ్మెల్యే బైక్ ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ట్రంక్‌రోడ్డులో బైక్ ర్యాలీని కొనసాగించారు. ఎమ్మెల్యే కార్యాలయం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే, నియోజకవర్గ పరిశీలకుడు కదిరి బాబురావు, ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, ఎంపీపీ కొండమ్మ, జెడ్పీటీసీ రాఘవులు, కొండబిట్రగుంట శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ పాలక మండలి చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి, శ్రీశైలం ఆలయ పాలక మండలి ప్రత్యేక ఆహ్వానితుడు కేతిరెడ్డి జగదీశ్వరెడ్డి, వైఎస్సార్‌సీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు కనమర్లపూడి వెంకట నారాయణ, నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జనిగర్ల మహేంద్రయాదవ్, చందు, నెల్లూరు వెంకటేశ్వరెడ్డి, నాగనగారి శ్రీనివాసులు, పొనుగోటి అనురాధ, కుందుర్తి శ్రీనివాసులు, కుందుర్తి కామయ్య, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

దగదర్తి (కావలి): డాక్టర్ వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని దగదర్తిలోని ఆయన విగ్రహానికి ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్ నాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి పని చేసిన రోజులు రాష్ట్ర ప్రజలకు సువర్ణ పరిపాలన అన్నారు. తండ్రి బాటలోనే తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసమే పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అల్లూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం, బస్టాండ్ సెంటర్, పేటసత్రంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శశిరేఖ, నాయకులు దండా కృష్ణారెడ్డి, నీలం సాయికుమార్, బీద రమేష్, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, నిమ్మల భాస్కర్, కరుణాకర్, మోహన్ రెడ్డి, వీరయ్య, మునిరాజ్, తాండ్ర మల్లి, సుధ, జంషీర్, మల్లి, వెంకయ్య, పోలయ్య, చిరంజీవి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీఎఫ్ నివాళులు

కావలి: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతికి సందర్భంగా వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ కార్యాలయంలో ఉపాధ్యా సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. సుదర్శనం, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ మునీర్ జాన్, జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి, మండల నాయకులు బి. వెంకటేశ్వర్లు, భాస్కర్ నారాయణ, వెంకటకృష్ణయ్య, జిలానిబాషా, సురేష్, సాయిరెడ్డి, నజీమ్, ఖాదర్ బాషా, కాంతారావు, రవి పాల్గొన్నారు.


కావలి: వైఎస్సార్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి


దగదర్తి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ ప్రసాద్ నాయుడు

బిట్రగుంట: బోగోలు మండలంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.వైఎస్సార్ అభిమానులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మహానేతను స్మరించుకుని నివాళులర్పించారు. బోగోలులోని పార్టీ కార్యాలయంలో మండల నాయకులు మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో మహానేత చిత్రపటానికి పూలమాలలతో నివాళి అర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం ర్యాలీగా బోగోలు ప్రధాన కూడలిలోని వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలతో నివాళి అర్పించారు. భారీ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కూరపాటి మాధవరెడ్డి, నాగులవరం సింగిల్ విండో అధ్యక్షుడు సుంకే మాల్యాద్రి, బోగోలు, ఎస్టీవీ కండ్రిగ సర్పంచ్‌లు పందిపాటి అనిత, ఉప్పాల మాచర్ల, నాయకులు తూపిరి పెంచలయ్య, తుమ్మల రమణయ్య, మేకల శ్రీనివాసులు, గండూరి శ్రీనివాసులు, పెళ్లకూరు మురళీ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మందా కౌసల్య, సుందరరాజు, మల్లిమోహన్, మండల కోఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


బిట్రగుంట: బోగోలులో వైఎస్సార్ విగ్రహానికి నివాళి


అల్లూరు: వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు


కావలి: నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు

ప్రజల జీవనాడి వైఎస్సార్

• సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి

ఉదయగిరి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి అన్ని వర్గాల జీవనాడి అని ఉదయగిరి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి అన్నారు. శనివారం వైఎస్సార్ 74వ జయంతి వేడుకలను ఉదయగిరి పంచాయతీ బస్టాండ్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు గాజుల తాజుద్దీన్, రావిళ్ల నాగేంద్ర, కామేపల్లి వెంకటరత్నం, మేకపాటి అభినయ్‌రెడ్డి, ఎల్‌పీ మాలకొండారెడ్డి, అక్కి భాస్కర్‌రెడ్డి, గాజుల షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. శకునాలపల్లి సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

వింజమూరు(ఉదయగిరి): వింజమూరు బంగ్లా సెంటర్‌లో వైఎస్సార్ 74వ జయంతి వేడుకలను స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు రేవునూరు శ్రీనివాసులురెడ్డి, వింజమూరు సర్పంచ్ ఎస్.సుజన తదితరులు ఉన్నారు.

వరికుంటపాడు: వరికుంటపాడులో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను శనివారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ అలీఅహ్మద్ చిన్నారులతో కేక్ కట్ చేయించారు. నాయకులు జక్కం శ్రీనివాసులరెడ్డి, జి.ఆంజనేయులు, ఎం.తిరుపతినాయుడు, జి.మల్లికార్జున, సిద్దయ్య, బి.వెంకటేశ్వర్లరెడ్డి, కె.ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

మండల కన్వీనర్ ఆధ్వర్యంలో

వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంద్రా బాలగురవారెడ్డి, జెడ్పీటీసీ ఆర్.నాగేంద్ర, సొసైటీ అధ్యక్షుడు కె.వెంకటరత్నం ఆధ్వర్యంలో కన్వీనర్ నివాసం ఆవరణలో దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ చిత్రకటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు జి.పుల్లయ్య, దేవనబోయిన మధు, జి.నాగభూషణం, ఎం మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.


ఉదయగిరి: కేక్ కట్ చేస్తున్న మేకపాటి రాజారెడ్డి


వరికుంటపాడు: కేక్ కట్‌చేసి వేడుకలు..

సీతారామపురం: స్థానిక బస్టాండ్ కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. చిన్నాగంపల్లి, తదితర గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి కేక్ కట్‌చేసి పంచి పెట్టారు. మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చప్పిడి తిరుపతిరెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షుడు రామిశెట్టి తిరుపతయ్య, ఎంపీటీసీ లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

కలిగిరి: దివగంత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, ఆధ్వర్యంలో కలిగిరిలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీ స్టేట్ హౌసింగ్‌బోర్డు కార్పొరేషన్ డైరెక్టర్ ఝాన్సీ, మండల యూత్ కన్వీనర్ కోడూరు కృష్ణారెడ్డి, సర్పంచ్ రాగి దివ్య, ఉపసర్పంచ్ పాలూరు కొండారెడ్డి, స్థానిక నాయకులు మూలి రాఘవరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, రఘు రామిరెడ్డి, వెంకటసుబ్బయ్య, హజరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుత్తలూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడి జయంతి వేడుకలను శనివారం దుత్తలూరులో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు యనమల సుబ్బమ్మ, వెంగయ్య, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల కన్వీనరు శ్రీహరినాయుడు, నాయకులు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, ఎల్‌పీ కొండారెడ్డి, కంభం మురళి, జేఎస్సార్ ఫౌండేషన్ అధినేత దొంతిరెడ్డి జయసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం: దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి వేడుకలను శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కొండాపురంలో వైఎస్సార్‌సీపీ కన్వీనరు మండల చిమిలి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కొమ్మిలో ఎడ్లపల్లి వెంకటరమణయ్య, మన్నం వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. గుడవళ్లూరు పీఏసీఎస్ అధ్యక్షుడు మాధవ తదితరులు పాల్గొన్నారు.

జలదంకి: మండలంలోని మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో రైతులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహాలకు పాలాభిషేకాలు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు.


వరికుంటపాడు: నివాళులర్పిస్తున్న కన్వీనర్


కలిగిరి: నివాళులర్పిస్తున్న నాయకులు


దుత్తలూరు: కేక్ కట్ చేస్తున్న నాయకులు

ప్రణాళికతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి

• ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు పథకాల్లో భాగంగా అర్హులైన వారందరికీ సొంత ఇళ్లు ఏర్పాటు చేసేందుకు వైఎస్సార్ జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి కొత్త ఊళ్లు సృష్టిస్తోందని, ఇందుకు అధికారులు, లబ్ధిదారులు ప్రణాళిక రూపొందించుకొని ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో హౌసింగ్, ఎంపీడీఓలు మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో 1,686 ఇళ్లు నిర్మాణాలు ప్రారంభించినట్లు, వివిధ దశల్లో ఉన్న వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల హౌసింగ్ ఏఈలను, ఎంపీడీఓలను ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతి గురించి సమీక్షించారు. ఆత్మకూరు మండలంలో 599 ఇళ్లు, ఏఎస్‌పేట 1,153, అనంతసాగరం 1,027, సంగం 1,072, చేజర్ల 1,011, మర్రిపాడు 986 ఇళ్లు నిర్మించాల్సి ఉందని ఆయా కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులు లబ్ధిదారులకు అవగాహన కల్పించి వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ నాగరాజు, డీఈ నటరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ జి వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్లు శ్రావణ్‌కుమార్, సర్దార్, అన్ని మండలాల ఎంపీడీఓలు, మెప్మా సిబ్బంది, ఎంపీపీలు కేతా వేణుగోపాల్‌రెడ్డి, బోయిళ్ల పద్మజారెడ్డి, పార్టీ నాయకులు ఏ ఆనంద్‌రెడ్డి, డాక్టర్ ఆదిశేషయ్య, కొండా వెంకటేశ్వర్లు, మండలాల వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.


ఇళ్ల నిర్మాణాలపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ప్రజలే మెచ్చుకుంటున్న పథకాలు

• సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

జలదంకి: పేదల అభ్యున్నతి కోసం సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు మెచ్చుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని జమ్మలపాళెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత బస్టాండ్ సెంటర్లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ శ్రేణులతో కలిసి భారీ కేక్ కట్ చేశారు. అనంతరం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరిందో వివరిస్తూ బుక్‌లెట్లను అందజేశారు. ప్రజా సమస్యలు ఓపిగ్గా విని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నాలుగేళ్ల పాలనలో ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను అమలు చేసిందన్నారు. తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ శ్రీధర్‌బాబు, ఎంఈఓ శ్రీధర్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రరెడ్డి, జమ్మలపాళెం సర్పంచ్ బుర్రి శ్రీవేణి, వైఎస్సార్‌టీఫ్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నేతలు రావిప్రసాద్, గుర్రం జగ్గయ్య, తమ్మినేని సతీష్, ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, ఎస్వీ శేషారెడ్డి, కోర్శిపాటి రామిరెడ్డి, చేరెడ్డి మస్తాన్‌రెడ్డి, డాకా గోపాల్‌రెడ్డి, గొట్టిపాటి ప్రసాద్, వర్ధినేని మురళీ తదితరులు పాల్గొన్నారు.



బొల్లినేని ఐదేళ్ల పాలనంతా అవినీతిమయం

• మేకపాటి కుటుంబాన్ని విమర్శించే స్థాయి బొల్లినేనికి లేదు
• వైఎస్సార్‌సీపీ నేతలు

ఉదయగిరి: ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి నలభై ఏళ్ల నుంచి కృషి చేస్తున్న మేకపాటి కుటుంబాన్ని విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావుకు లేదని, ఆయన స్థాయి ఎంటో తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు హితవు పలికారు. ఉదయగిరి ఆర్‌అండ్‌బీ బంగ్లాలో శనివారం వైఎస్సార్‌సీపీ నేతలు విలేకరులతో మాట్లాడారు. బొల్లినేని ఎమ్మెల్యేగా పని చేసిన ఐదేళ్లలో నియోజకవర్గంలో రూ.20 కోట్లు పసుపు కుంభకోణం జరిగిందన్నారు. ఫైబర్ చెక్‌డ్యాం నిర్మాణాల్లో అంతులేని అవినీతి జరిగిందన్నారు. జాతీయ ఉపాధిహామీ నిధులు మింగేసిన చరిత్ర బొల్లినేని రామారావుకు ఉందన్నారు. ఉదయగిరి నియోజకవర్గాన్ని మేకపాటి కుటుంబీకులు ఎంతగానో అభివృద్ధి చేసిన విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. మాజీ ఎంపీ రాజమోహన్‌రెడ్డి 1983లోనే డిగ్రీ కళాశాలను ఉదయగిరిలో పెట్టించారన్నారు. కృష్ణాపురంలో నలభై ఎకరాల సొంత స్థలం ఇచ్చి నవోదయ పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. ఉదయగిరిలో మెరిట్స్ కళాశాల ఏర్పాటు చేసి ఎంతో మంది ఉద్యోగావకాశాలు కల్పించారన్నారు. ఆ కళాశాలకు చెందిన రూ.250 కోట్ల విలువైన ఆస్తులను ప్రభుత్వానికి ఇచ్చి వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేసిన ఘనత మేకపాటి కుటుంబానిదేనన్నారు. సోమశిల ఉత్తర కాలువ, వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంలో మేకపాటి రాజమోహన్‌రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. జెడ్పీటీసీలు పాలూరి మాల్యాద్రి, రావిళ్ల నాగేంద్ర, ఎల్లావుల వెంకట్రావు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉన్నారు.

